




పార్టీ సంస్థాగత నిర్మాణానికి కృషి : కాంగ్రెస్

ప్రజాశక్తి-నెల్లూరు :కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంలో, రాష్ట్ర దేశ రాజకీయాల్లో జిల్లా కాంగ్రెస్ కీలకం పాత్ర పోషించిందని ఎఐసిసి పరి శీలకులు, తమిళనాడు వేలచ్చేరి శాసనసభ్యులు జె.ఎం.హెచ్ అసన్ మౌలానా అన్నారు.గురువారం నగరంలోని ఇందిరా భవన్‌లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘటన్ సృజనా అభయాన్ కార్యక్రమం నిర్వహించారు.కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఎఐసిసి ఆదేశాల మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ సంస్థగత నిర్మాణ కార్యక్ర మాల్లో భాగంగా నగరంలో సంఘటన్ సృజనా అభయాన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎపిసిసి స్పోర్ట్స్ సెల్ చైర్మన్, పరిశీలకుడు జి.వి.వి.ఎస్ .కమలాకర్ రావు, ఎపిసిసి ప్రధాన కార్యదర్శి, సమన్వ యకర్త పంట.శ్రీనివాసులు రెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, సమన్వయకర్త ఎం.బుల్లి బాబు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు.



ఇదేందయ్యా..ఇది మేం చూడలా..!

నెల్లూరు నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది... ఇటీవల కాలంలో సిఎస్ఆర్ ఫండ్‌తో పార్కులు, పాఠశాలలు ఆధునికీకరణ జరుగుతోంది...రోడ్డు, డ్రెయినేజీలు బాగా మారుతున్నాయి...మంత్రి పి. నారాయణ నెల్లూరును సింగపూర్‌లా చూస్తున్నారు... ప్రణాళికా బద్దంగా అభివృద్ధికాకుండా ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తుండడంతో నెల్లూరు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు...ఇటీవల ఏర్పాటు చేసిన స్మార్ట్ స్ట్రీట్ బజార్లు వెలవెల బోతున్నాయి...ఏసి బస్టాండ్లు ఎందుకు ఉపయోగం లేకుండా పోయాయి..ఆధునిక మరుగుదొడ్లకు సంవత్సరాలుగా తాళాలు వేశారు...ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసినా పోలీసులు, కార్పొరేషన్ అధికారులకు అవగాహన లేకపోవడంతో అస్తవ్యస్తంగా తయారైంది....కోట్లాది రూపాయలు ప్రజా ధనం నిరుపయోగంగా కనిపిస్తోంది. నెల్లూరు ప్రజలు " ఇదేందయ్యా...ఇది మేంచూడలా" అంటూ ముక్కున వేలేసుకుంటున్నారు.

- స్మార్ట్ స్ట్రీట్ బజార్ బేజారు..
- ఏసి బస్టాండ్‌లు..ఆధునిక మరుగుదొడ్లు మూత
- ట్రాఫిక్ సిగ్నల్ అస్తవ్యస్తం
- అభివృద్ధి..ఉత్సవ విగ్రహాలా..



మైపాడు గేటు వద్ద మూతపడుతోన్న స్ట్రీట్ బజార్ షాపులు



నిరు ప్రయోగంగా మారిన ఏసి బస్టాండ్ల


ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి : నగర అభివృద్ధి చేయడంతో మంత్రి పి.నారాయణ కీలకపాత్రగా వ్యవహరి స్తున్నారు... 2014-19 కాలంలో సుమారు రూ.5600 కోట్లతో రోడ్లు, డ్రెయినేజీ, పార్కులు మంచినీరు ప్రాజెక్టులో అభివృద్ధి చేశారు.. 2024 మంత్రిగా మరో అడుగు ముందుకేసి మరింత అభివృద్ధి చేస్తున్నారు. గతంలో నెల్లూరు నగర అభివృద్ధి గురించి ఆలోచించి చేసిన ఆయన, ఇప్పుడు నెల్లూరు నగర నియోజకవర్గం గురించే మాట్లాడుతున్నారు. అమరావతిలో జరిగే ప్రాజెక్టుల పనులకు సంబందించి సిఎస్ఆర్ ఫండ్ ఇక్కడకు తీసుకొచ్చి పార్కులు, పాఠశాలలు అభివృద్ధి చేస్తున్నారు. నగర నియోజవర్గంలో ఉన్న పాం శాలలన్నీ విఆర్ మున్సిపల్ పాఠశాలలుగా తీర్చిది ద్దుతానని ప్రకటించారు. అందుకు అను గుణంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఆయన ఏం అనుకుం టున్నారో అది చేస్తున్నారు తప్ప ఎవరి సలహాలు, సూచనలు పట్టించుకోవడం లేదు. అందుకే ఆనేక ప్రాజెక్టులు ఉపయోగం లేకుండా, కోట్లాది రూపాయలు ప్రజాధనం నిరుపయోగంగా మారిపోతున్నాయి. ఈ విషయంలో అధికారులు, ప్రజా ప్రతినిదులు నారాయణ నిర్ణయాలను తప్పుప డుతున్నారు. నెల్లూరు నగరం అవసరాలు, ప్రజల జీవన విధానం ఆలోచన చేయకుండా సింగపూర్‌లా ఆలోచన చేస్తున్నారనే విమర్శలు ఎదు ర్కొం టున్నారు. ఇప్పుడు ఆయన చేస్తున్న పనుల్లో లాభం కన్నా నష్టమే ఎక్కువ కనిపిస్తోంది. అది. కారులు ఆయనకు ఎదురు చెప్పకుండా తల ఊపు తుం డడ ంతో ప్రజలకు ఇబ్బందులు వచ్చి పడుతున్నాయి..

ఏసి బస్టాండ్లు..ఆధునిక మరుగుదొడ్లు మూత...!

నెల్లూరు నగరంలో 2018లో నగరంలోని గాంధీబొమ్మ, వైఎంసి గ్రౌండ్, రాజ రాజేశ్వరదేవాలయం,. కరెంట్ ఆఫీసు, తదితర ప్రాంతాల్లో ఏసి బస్టాండ్లు ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వం వీటిని నిర్లక్ష్యం చేసింది. తాజాగా అన్ని బస్టాండ్లు పున:నిర్మాణం చేశారు. ఏ ఒక్కరూ ఈ బస్టాండ్లను ఉపయోగించుకోవడం లేదు. కుక్కలు, బిచ్చగాళ్లు ఆశ్రయం తీసు కోవడంతో ప్రస్తుతం మున్సిపల్ అధికారులు అన్నింటికి తాళాలు వేశారు. ఇక్కడ ఆర్భాటం తప్ప నగర ప్రజలకు వీటి వల్ల ఎలాంటి ఉపయోగమూ లేదు. ఇందుకోసం లక్షలాది రూపాయలు ఖర్చుచేశారు. ఇప్పుడు మెయింటెన్స్‌కు ఖర్చుపెడుతున్నారు. టిడిపి ప్రభుత్వమే గతంలో నగరంలోని ప్రధాన కేంద్రాల్లో ఆధునిక మరుగు దొడ్ల నిర్మాణం చేపట్టారు. పాత జెడ్‌పి కార్యాలయం, కలెక్టరేట్, మాగుంట లేవుట్ పార్కుల వద్ద, రాజరాజేశ్వర గుడి, పొగతోట, తదితర ప్రాంతాల్లో మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. సంవత్సరాల తరబడి ఒక్కటి పనిచేయడం. నగరంలోని వచ్చే మహిళలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు మల, మూత్ర విసర్జన కోసం కష్టాలు పడుతున్నారు. కార్పొరేషన్ అధికారులు కోట్ల రూపాయలు ఖర్చుచేస్తున్నా నగర వాసులకు, ఇతర ప్రాంతాల నుంచి నెల్లూరుకు వచ్చే స్త్రీ, పురుషులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇవి కాకుండా నగర వ్యాపి తంగా మరుగుదొడ్ల నిర్మాణ సరిగాలేదు. ప్రతి నెలా మరుగుదొడ్ల నిర్వాహణ కోసం రూ.5 లక్షలబిల్లులు చెల్లిస్తున్నట్లు సమాచారం.

స్మార్ట్ బజార్..ట్రాఫిక్ సిగ్నల్ ఇదే బాట..!

నెల్లూరు నగరంలో గత నెల 11న స్మార్ట్ స్ట్రీట్ బజార్లు పేరుతో 120 షాపులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారు. ఇందుకోసం రూ.7.50 కోట్లు ఖర్చు చేశారు. మహిళలను లక్షాధికారులను చేస్తామని చెప్పగా ఇప్పుడు అక్కడ భిక్షాధికారులుగా మారే పరిస్థితులు కనిపిస్తు న్నాయి.. రూ.4 లక్షలతో షాపులు ఏర్పాటు చేశారు. ప్రతి నెలా రూ.4 వేలు అప్పులు చెల్లించాలి. అక్కడ షాపుల నిర్వాహకుల పరిస్థితి అత్యంత దారుణంగా ఉంది. రోజు ఒక్క రూపాయి వ్యాపారం జరగని షాపులున్నాయి. అనేక షాపులు మూసివేశారు. కొన్ని షాపులకు రోజుకు రూ.100 నుంచి రూ.500 వరకు వ్యాపారాలు జరుగుతున్నాయి. మాకు ఆషాపులు వద్దంటూ వేడుకుంటున్నారు. మంత్రి నారాయణ అవగాహన లేకుండా చేసిన పనికి అక్కడ పేదలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు మాకు సంబంధం లేదంటూ చెప్పుకుం టున్నారు. ఈనెల 23న నెల్లూరు నగరంలో రూ.1.39 కోట్లతో ట్రాఫిక్ సిగ్నల్‌ను మంత్రి పి. నారాయణ ప్రారంభించారు నగరంలో ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేసి, మూడు సార్లు మూలన పడేశారు. ఇప్పుడు ట్రాఫిక్ పోలీ సులు, కార్పొరేషన్ అధికారుల మధ్య సమన్వయం లేకుండా ట్రాఫిక్ సిగ్నల్ ఏర్పాటు చేశారు. ఎక్కడా ప్రజలు వీటిని పట్టించుకోవడం లేదు. ట్రాఫిక్ పోలీసులకు తలనొప్పిగా మారడంతో సిగ్నల్ లైట్స్ వేసి ఆపేస్తు న్నారు. జనం ట్రాఫిక్ సిగ్నల్‌ను నవ్వుకుం టున్నారు. ప్రణాళిక లేకుండా ప్రజా ప్రతినిధులు, అధికారులు చేస్తున్న అభివృద్ధి నగర ప్రజలకు ఇబ్బందులు తెచ్చిపెడుతున్నాయి. ఈ అభివృద్ధిని చూసిన నగర జనం ఇదేం అభివృద్ధిరా బాబు అంటూ ముక్కున వేలేసుకుంటు న్నారు.. పాలకులు, అధికారులు ఇప్ప టికైనా తప్పులు తెలుసుకొని ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధిపై దృష్టిపెట్టాలని కోరుకుంటున్నారు.



ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థ అస్తవ్యస్తం



ఆధునిక మరుగుదొడ్లకు తాళాలు వేసిన దృశ్యం

మౌలిక వసతులు కల్పించాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని ప్రజలకు మౌలికమైన సౌకర్యాలు కల్పించాలని డివైఎఫ్ఐ నగర కమిటీ డిమాండ్ చేసింది. గురువారం డివైఎఫ్ఐ నగర కమిటీ ఆధ్వర్యంలో కార్పొరేషన్ అధికారులు పన్నుల వసూళ్లలో చూపిస్తున్న శ్రద్ధ ప్రజా సమస్యలు, కార్పొరేషన్ కార్మికుల సమస్యల పరిష్కారంలో శ్రద్ధ చూపించాలంటూ బారాషాహీద్ దర్గా నుంచి మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీసు వరకు ర్యాలీ చేసి అనంతరం నిరసన ధర్నా నిర్వహించి కార్పొరేషన్ లోని డిప్యూటీ కమిషనర్‌కి వినతిపత్రం అందజేశారు. డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎంవి రమణ నగర కార్యదర్శి నరసింహ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాక మందు నగర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని కార్పొరేషన్ అధికారులు ప్రజల దగ్గర నుంచి పన్నులు మోపి డబ్బులు వసూలు చేయడంలో ఉన్న శ్రద్ధ ప్రజలకు సౌకర్యాలు కల్పించడం లోపూర్తిగా వైఫల్యం చెందిందన్నారు. మున్సిపల్ శాఖా మంత్రి నారాయణ ఎన్నికల సమయంలో నగరాన్ని దోమలు లేని నగరంగా తీర్చి దిద్దుతానని వాగ్దానాలు చేశారన్నారు.మంత్రిగా పదవి బాధ్యతలు స్వీకరించిన నాటి నుంచి ఆ హామీ నెరవేర్చడానికి కనీసమైన శ్రద్ధ చూపడం లేదన్నారు. ప్రజలు దోమ కాటుకు గురికావడం వల్ల విష జ్వరాలు బారిన పడి ప్రజలు ఆర్థికంగా నష్టపోతు న్నారన్నారు. నగరంలో పెరుగుతున్న జనాభాకి అనుగుణంగా రోడ్లు విస్తరిం పచేయకపోవడం వల్ల ట్రాఫిక్ సమస్య పెరుగు తున్నదన్నారు. కలుషిత నీరు తాగిన ప్రజలు మాత్రం అనారోగ్యం బరినపడి తన యొక్క ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. డివైఎఫ్ఐ నగర అధ్యక్షులు తిరుపతి జగదీష్, ఐద్వా నగర అధ్యక్షులు సుబ్బమ్మ ,డివైఎఫ్ఐ నాయకులు కష్ణ ,కళ్యాణ్ ,మణి, జాఫర్, చెంగయ్య, శేఖర్ ఇతర ఐద్వా నాయకులు డివైఎఫ్ఐ నాయకులు ఉన్నారు.



ధర్నా చేస్తున్న డివైఎఫ్ఐ నాయకులు

కపాడిపాళెంలో 'కార్డన్ సెర్చ్

ప్రజాశక్తి-నెల్లూరు

:సామాన్య ప్రజలలో ధైర్యం నింపుతూ పోలీసు వ్యవస్థ పట్ల విశ్వాసం పెంచటానికి, జిల్లాలో అసాంఘీకకార్యకలాపాల అడ్డుకట్టే లక్ష్యంగా, నెల్లూరు టౌన్ సంతపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కపాడి పాలెం ప్రాంతంలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో సరైన పత్రాలు లేని 19 బైకులను, 1 ఆటోను, 2 కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు శాఖ ఉన్నతాధికారులు మాట్లాడుతూ ఎస్‌పి డాక్టరు అజిత వేజెండ్ల ఆదేశాల మేరకు అడిషినల్ ఎస్‌పి అడ్మిన్ సిహెచ్ సౌజన్య సూచనలతో నగర ఇన్‌ఛార్జి డిఎస్‌పి ఆధ్వర్యంలో సంతపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కపాడిపాలెం ప్రాంతంలో కార్డన్ అండ్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. సంతపేట, చిన్నబజారు, నవాబుపేట, దర్గామిట్ట, బాలాజీనగర్ పోలీసు స్టేషన్ల సిఐలు, నగర సబ్ డివిజన్ పరిధిలోని పలువురు ఎస్ఐలు, స్పెషల్ పార్టీ సిబ్బంది సుమారుగా 50 మందితో ఈ తనిఖీలు చేపట్టారు.



సాంకేతిక విద్యపై అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు :వృత్తి విద్య శిక్షణలో భాగంగా కందుకూరు జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్లో 9, 10 తరగతి విద్యార్థులు స్థానిక గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాలను గురువారం సందర్శించారు. పాలిటెక్నిక్ కళాశాలలో సాంకేతిక విద్య పట్ల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమాన్ని వృత్తి విద్య ఉపాధ్యాయుడు ప్రతాప్ రెడ్డి, ప్రసాద్ నిర్వహించారు. పాలిటెక్నిక్ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ షేక్ రియాజుద్దిన్ మాట్లాడారు. ఇన్‌ఛార్జి హెడ్ మాస్టర్ మాధవ రెడ్డి, స్టాఫ్ సెక్రటరి చిత్తరీ వెంకటేశ్వలు, రాంబాబు సుధాకర్ తదితర ఉపాధ్యులు పాల్గొన్నారు.

29న జాబ్ మేళా

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు మరొకసారి కంద ుకూరులో జాబ్ మేళా నిర్వహణకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర నైపుణ్యాభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 29న శనివారం పట్టణంలోని శ్రీ గాయత్రి విద్యా పరిషత్ డిగ్రీ కళాశాల ఆవరణంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. నిరుద్యోగులు ఉద యం 9 గంటల నుంచి ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చున్నారు. జాబ్ మేళాలో పాల్గొనదలచినవారు పోర్టల్ లో రిజిస్టర్ చేసుకోవాలన్నారు. వివరాలకు 7286822789, 6301543185 నెంబర్లకు సంప్రదించాలన్నారు.



ఇంటూరి నాగేశ్వరరావు, ఎంఎల్ఎ

సచివాలయంలో తనిఖీ

ప్రజాశక్తి -సైదాపురం : మండలంలోని అన్ని సచివాల యాల్లోని ఉద్యోగులు ప్రతిరోజూ బయోమెట్రిక్ హాజరు తప్పని సరిగా నమోదు చేయాలని, లేదంటే శాఖ ాపరమైన చర్యలు ఉంటాయని సైదాపురం మండల ఎంపిడిఒ రామ్మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని చాగణం, గులించెర్ల, సచివాలయాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు.



రికార్డులు పరిశీలిస్తున్న దృశ్యం

కార్యకర్తలతో 'బుర్రా' భేటి

ప్రజాశక్తి-కందుకూరు :కందుకూరు వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ వైసిపి కార్యకర్తలు ,నాయకులతో గురువారం కందుకూరులో భేటీ అయ్యారు. మెడికల్ కాలేజీల ప్రయివేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని కందుకూరు నియోజకవర్గంలో విజయవంతం చే యాలని సూచించారు. కార్యకర్తలు ,నాయకులు కందుకూరు నియోజ కవర్గంలో వైసిపి బలోపేతం చేయాలని సూచించారు. నియోజ కవర్గంలోని వైసిపి నాయకులు ,కార్యకర్తలు పలు సమస్యలను బుర్రా మధుసూదన్ యాదవ్ దష్టికి తీసుకెళ్లారు.



కార్యకర్తలతో మాట్లాడుతున్న బుర్రా

22 కేజీల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి-నెల్లూరు :నగర పరిసర ప్రాంతాల్లో గుట్టుచప్పుడు కాకుండా గంజాయి విక్రయిస్తూ నకిలీ నోట్ల మార్పిడి వ్యాపారం చేస్తున్న ముఠా సభ్యులను పోలీసులు అరెస్టు చేసినట్లు రూరల్ డిఎస్‌పి ఘట్టమనేని శ్రీనివాసరావు తెలిపారు. గురువారం నగరంలోని రూరల్ డిఎస్‌పి కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో గంజాయి అక్రమ విక్రయం, నకిలీ నోట్ల మార్పిడి వంటి వ్యాపారం చేసే ముఠా సభ్యుల అరెస్టుకు సంబంధించిన వివరాలు మీడియాకు వెల్లడించారు. బూదానం టోల్ ప్లాజా సమీపంలో నకిలీ నోట్ల మార్పిడి చేసేందుకు గంజాయి విక్రయించేందుకు సిద్ధంగా ఉన్న షేక్ హాసన్ అలియాస్ (మున్నా, అశోక్, కార్తిక్‌రెడ్డి) అదుపులోకి తీసుకొని పోలీసులు విచారణ చేపట్టారన్నారు. విచారణలో ధనలక్ష్మిపురం ప్రాంతంలో శ్రీ సిటీ లే అవుట్‌లోని అద్దె గృహంలో నివాసముంటూ షేక్ హాసన్ చాటుమాటుగా వ్యాపారం చేస్తున్నట్లు నిర్ధారించి ఆ ఇంటిని తహసీల్దార్ సమక్షంలో తనిఖీ చేయగా అక్కడే ఉన్న షేక్ రియాజ్, షేక్ మస్తాన్, బెల్లంకొండ అనీల్ అను నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారని, వీరి వద్ద నుంచి 22.4 కేజీల గంజాయి, రూ.37 లక్షలా 50వేలు విలువ కలిగిన నకిలీ నోట్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. బుధవారం ఎస్‌పి డాక్టరు అజిత వేజెండ్లకు రాబడిన పక్కా సమాచారం మేరకు విచారణ చేసి నిందితులను అదుపులోకి తీసుకోవాలని ఆదేశించారన్నారు. ఈ మేరకు అడిషినల్ ఎస్‌పి సిహెచ్ సౌజన్య పర్యవేక్షణలో ఎస్ఐ వేణు, మరికొంత మంది ఇన్‌స్పెక్టర్ల, సిబ్బంది వేరు వేరు ప్రాంతాలల్లో దర్యాప్తు ప్రారంభించారన్నారు. ప్రధాన నిందితుడు షేక్ హాసన్ నేరచరిత్ర కలిగిన వాడని, 8 కేసుల్లో నిందితుడుగా ఉన్నాడని, ప్రస్తుతానికి ఈ కేసులు కోర్టులో విచారణలో ఉన్నాయన్నారు.



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న పోలీసులు

'చంద్రన్న పార్కుల'బాట..!

29 పార్కుల అభివృద్ధికి పెద్దపీట - ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో వందల కోట్ల విలువైన ప్రజల ఆస్తులను కాపాడి, 29 పార్కు స్థలాలు కబ్జాదారుల వరం కాకుండా కాపాడటం సంతోషంగా ఉందని ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. "చంద్రన్న పార్కుల బాట" పేరుతో మొదటి దశలో రూ.7 కోట్ల రూపాయల వ్యయంతో ప్రహరీగోడలు నిర్మాణం పూర్చిచేసి, 2వేల మొక్కలు నాటామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అనేక వ్యయ ప్రయాసలకు ఓర్చి, ఒత్తిడిలు తట్టుకుని, ఎలాంటి ప్రలోభాలకులోను కాకుండా, అనేక రకాల ఇబ్బందులను అధిగమించి వందలకోట్ల విలువచేసే 29 పార్కు స్థలాలు భూకబ్జాదారులపరం కాకుండా ప్రజలకు అందించడం నా రాజకీయ జీవితంలో అత్యంత సంతోషాన్ని ఇచ్చిందన్నారు. . నాకు తృప్తిని ఇచ్చిన సంఘటనలలో ఇది ఒకటిగా భావిస్తున్నాన న్నారు. రెండవ దశ కింద మరో నెల రోజుల్లో 29 పార్కులలో లైటింగ్ ఏర్పాటు చేసి, మూడవ దశ క్రింద ఈ 29 పార్కులలో వాకింగ్ ట్రాక్లు, బల్లలులాంటి కనీస వసతులతో "చంద్రన్న పార్కుల బాట" పేరుతో ప్రజలకు అంకితం చేస్తామన్నారు. ఈ 29 పార్కులలో కనీస వసతులు కల్పించి ప్రజలకు అందించడం నా బాధ్యతని, . అక్కడ నుంచి ఆ పార్కుల ప్రాంతాలలో ఉన్న స్థానిక ప్రజలు, స్థానిక పార్కు అభివద్ధి కమిటీలను పార్టీలకు అతీతంగా ఏర్పాటు చేసుకుని నిర్వహించుకునే అవకాశాన్ని కల్పిస్తున్నామన్నారు. ఇందుకు ప్రజలు అందరూ పార్టీలకు అతీతంగా సహకరించాలన్నారు. . వందల కోట్ల విలువచేసే ప్రజా ఆస్తులు కబ్జాదారులపరం కాకుండా కాపాడి, ప్రజలకు అందించే ప్రయత్నానికి సహకరించిన అధికారులకు, ప్రతి ఉద్యోగికి ముఖ్యంగా నగర కమీషనర్ నందన్ ఓబులేష్ గారికి నెల్లూరు రూరల్ ప్రజల పక్షాన ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. . రాబోవు రోజుల్లో మరిన్ని ప్రజల ఆస్తులను కబ్జాదారుల కబంద హస్తాల నుండి ప్రజల సహకారంతో, అధికారుల సహకారంతో విముక్తి చేయిస్తామన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ అభివద్ధికి అన్నిరకాలుగా సహకరిస్తున్న గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ,, యువనేత నారా లోకేష్ జిల్లా మంత్రులు పొంగూరు నారాయణ , ఆనం రామనారాయణ రెడ్డి , పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జ్ సాబీర్ ఖాన్, 33వ డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కరణం హజరత్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

చాపలు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు

శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో గురువారం శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సభ్యులు చాపలు దాతలు సహకారంతో పట్టణం కోవూరు రోడ్డులోని స్వర్ణస్వయంకషి మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో ఉన్న వారికి చాపలు పంపిణీ చేశారు..ఆల్ ఇండియా వాసవి సత్ర సముదాయాల మీడియా చైర్మన్ డాక్టర్ చక్కా వెంకట కేశవరావు మాట్లాడారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు అధ్యక్షులు డాక్టర్ రవ్వా శ్రీనివాసులు,సభ్యులు కోట వెంకటేశ్వర్లు ,మోదడుగు శ్రీనివాసరావు, రాజా శభరినాథ్‌లు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-కందుకూరు :

శింగరాయకొండ నుంచి మాలకొండ వరకు వేసిన నూతన జాతీయ రహదారి వేసిన తర్వాత ఇటీవల తరచూ రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదాలు జరగడానికి గల కారణాలను అధ్యయనం చేయడానికి వచ్చిన జాతీయ రహదారి అధికారులకి గురువారం వివరాలు తెలిపారు. రోడ్డు ప్రమాదాలు నివారించడానికి పూర్తి చేయాల్సిన పనులను, తీసు కోవాల్సిన చర్యలను త్వరితగతిన చేయాలని పోలీసు, రవాణా శాఖ అధికారులు కోరారు. జాతీయ రహదారి నిర్మించిన అతికొద్ది రోజులలో పెద్ద ఎత్తున ప్రమాదాలు జరిగినట్లు వార్తలు రావడం తోపాటు ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు డిడిఆర్‌సి సమావేశంలో పెద్దఎత్తున ఆందోళన చేశారు. ఈ నేపథ్యంలో ఈ పరిశీలన జరిగింది. కందుకూరు సిఐ అన్వర్ భాషా, రూరల్ ఎస్ఐ మహేంద్ర నాయక్, హైవే క్వాలిటీ చెకింగ్ నిపుణులు ఉన్నారు.



జాతీయ రహదారిని పరిశీలిస్తున్న అధికారులు

In the Court of the Principal District Judge : Nellore
O.S.No. 69 / 2015

Vibhuti Suresh - Plaintiff

Vs

1. **Pikkili Ravindra** (Died)
2. **Pikkili Anuradha**
3. **Pikkili Nishita** - Defendants

Notice

To,

D2. Pikkili Anuradha,
W/o Late **Pikkili Ravindra,**

D3. Pikkili Nishita,
D/o Late **Pikkili Ravindra,**
D2 & D3 are Residing at
Door No.4-17-31, Ramakrishna Nagar,
Nawabpet, Nellore City.

పై నెంబరున వాది మీ నుండి బాకీ రాబట్టు కొనుటకు పై తెలిపిన కోర్టులో మీ పై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే05-12-2025ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

తెనాలి శ్రీనివాసులు, బి.ఎస్‌సి., బి.ఎల్.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.

IN THE COURT OF THE PRINCIPAL DISTRICT JUDGE, NELLORE.
G.O.P. No. 630/2025
(In the matter of Guardianship of Shaik Mohammad Farid aged 8 years and Shaik Purzad aged 6 years).

In the matter of the Estate of minors
1. **Shaik Mohammad Farid,**
S/o **Shaik Arif Basha,** aged 8 years, minor
2. **Shaik Purzad,** S/o **Shaik Arif Basha,**
aged 6 years, minor,
both petitioners are minors represented by their Natural Guardian & Mother **Shaik Nabeena** W/o **Shaik Arif Basha,** aged 31 years, House wife, Muslim, residing at 1-90, Mahendra Service Centre, Trunk road, Musunur, Kavali, SPSR Nellore District. ...Petitioners

Vs.

NIL ... Respondents

జనరల్ నోటీసు

పై నెంబరున 1, 2 పిటిషనర్లు అయిన షేక్ మహమ్మద్ ఫరీద్ మరియు షేక్ పుర్జాద్ మెనర్లు అయినందున మైనర్లుకు హక్కు అనుభవం కలిగిన ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని మైనర్లు తరపున ఇతరులకు లీజుకు ఇచ్చి వచ్చిన మొత్తములను మైనర్లు పేరిట కోర్టువారు నిర్ణయించిన ఏదైనా జాతీయ బ్యాంకులో డిపాజిట్ చేయుటకు అనుమతి కోరుతూ మైనర్లుకు తల్లిగారు / గార్డియన్ అయిన షేక్ నబీనా పైతెలిపిన కోర్టులో G.O.P.No.630/2025 ను దాఖలు చేసియున్నందున, సదరు పిటిషన్‌పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే15-12-2025దిన ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల కేసు పరోక్షమున తీర్మానించబడునని యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

PETITION SCHEDULE

SPSR Nellore District – Nellore Registration District – Kavali Sub registration – Kavali Municipality – Musunur Village – Adjacent National High way – S/y No.553-4B2 total extent of 0.43 cents, out of this 0.05.11 cents or 30 Ankanams and S/y No.552-1A2 total extent 0.35 cents – S/y 552-2A1 total extent Ac.0.70 cents - total extent in all the survey numbers in this petitioners having Ac.1.101 cents - out of this leased out an extent of 1800 sq.mtrs or 2160 sq.yards or 44.48 cents or 269.58 ankanams vacant site with following boundaries; **East :** Remaining own land, **South :** Remaining own land, **West :** NH 5 Road, **North :** Remaining own land.

Value of the Lease Property :
S/y No.553-4B2, extent 24 sq.yards Rs.1,53,600/-
S/y No.552/2A1 extent of 648 sq.yards Rs.41,47,200/-
S/y No.552/1A2 extent of 1488 sq.yards Rs.95,23,200/-
Total Value of leased property Rs.1,38,24,000/-
Yearly lease Value Rs. 8,40,000/-
Each petitioner having 1/2 of share.

వేమన గోపి, బి.కాం., ఎల్.ఎల్.బి.,
పిటిషనర్లు తరపు అడ్వకేట్, నెల్లూరు.

కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
O.S.No. 601 / 2022

పొడపాటి సుశీల - వాది

Vs

ఉప్పుటూరి మాధవరావు
వగైరాలు - ప్రతివాదులు

దావాసమను

టు,
4. ఉప్పుటూరి శ్రీదేవి, తండ్రి లేట్ **మాలకొండయ్య,** గృహిణి, వయస్సు 52 సం॥లు,
5. ఉప్పుటూరి ఈశ్వరమ్మ,
తండ్రి లేట్ **మాలకొండయ్య,** గృహిణి, వయస్సు 50 సం॥లు, ఇరువురు నివాసం : కొత్తకుమ్మరి పాలెం, 17వ వార్డు, మాచవరం రోడ్డునకు తూర్పువైపున కందుకూరు పట్టణం మరియు మున్సిపాలిటీ, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా (పాత ప్రకాశం జిల్లా).

పై నెంబరున వాది పైన దావా పరిహారంకు డిక్రీ కోరుతూ దాఖలు చేసిన దావా నెం.601/2022 నందు మీ యొక్క దావా సమన్లు నిమిత్తం శ్రీయుత కోర్టు వారు **తే03-12-2025దినకు** వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేదా మీ యొక్క న్యాయవాది ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

వాయిదా తేది: **03-12-2025**

కోర్టువారి ఉత్తర్వుల మేరకు

కందుకూరు
28-11-2025

యం.మల్లికార్జునరావు
బి.కాం., బి.యల్.,
వాది తరపు న్యాయవాది

In The Court of the I Addl. Senior Civil Judge : Nellore
I.P.No. 36 / 2025

Eduru Sujana,
W/o **Eduru Deenaiah** - Petitioner

Vs

1. **Galla Bhagyamma**
2. **Galla Moula**
3. **Sodam Prasanna**
4. **Pattapu Karunakar**
5. **Butti Amla**
6. **Pattapu Venkata Ramanamma**
7. **Pattapu Pothamma**
8. **Pullakura Thulasi**
9. **Anamala Ajay**
10. **Gadde Padmamma**
11. **Golla Suresh**
12. **Adathoti Narasimha Rao**
13. **Sk. Shafiya**
14. **Kappala Harish**
15. **Eduru Aswin** - Respondents

జనరల్ నోటీసు

పై నెంబరున పిటిషనరు తనని ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో డెటార్ I.P.No.36/2025ను దాఖలు చేసియున్నందున, సదరు డెటార్ ఐ.పి.పై ఎవ్వరికైనను ఆక్షేపణలు ఉన్నయెడల **తే08-12-2025దిన ఉదయం 10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినదిగా యిందు మూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

టి.శ్రీనివాస రావు, బి.ఎ., బి.ఎల్.,
పిటిషనరు తరపు అడ్వకేట్, నెల్లూరు.

సిడిపిఒను బదిలీ చేయాలని ఆందోళన

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు అంగన్‌వాడీ ప్రాజెక్టులో సిడిపిఒ శారద వ్యవహారశైలిపై వర్కర్లు, హెల్పర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఆమెను బదిలీ చేయాలని ఆందోళన చేశారు. గురువారం మండలంలోని స్థానిక సీతాపోలయ్య భవనంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో యూనియన్ నేతలు, వర్కర్లు తమ సమస్యలు, అనుభవాలను వెల్లడించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షురాలు రేహానా బేగం మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా కనిపించని స్థాయిలో కోవూరు ప్రాజెక్టులో సిడిపిఒ శారద కార్యకర్తలను వ్యక్తిగతంగా దూషించడం, తక్కువబట్టడం జరుగుతోందన్నారు. ప్రభుత్వాధికారిణి వ్యవహారశైలి ఇలా ఉండటం చాలా బాధాకరం అని ఆవేదన వ్యక్తం చేశారు. మెమోలు జారీ చేస్తామంటూ బెదిరించడం, రాచరిక శైలిలో వ్యవహరించడం వర్కర్లలో భయాందోళనలకు దారి తీస్తోంది" అని పేర్కొన్నారు. యూనియన్ జిల్లా కార్యదర్శి సుజాతమ్మ మాట్లాడుతూ చిన్నచిన్న ఇబ్బందులు వచ్చినా, హెల్పర్ కుటుంబంలో అత్యవసరం వచ్చినా, సెలవు అడిగినా కూడా తిరస్కరిస్తున్నారు. వర్కర్లు ఎన్ని కష్టాల్లో ఉన్నా, వారి వ్యక్తిగత సమస్యలను పట్టించుకోకుండా ఒత్తిడులు పెడుతున్నారని ఆరోపించారు. తాను ఎంఎల్‌ఎ మనిషి అని తనను ఏమి చేయలేరు' అంటూ బెదిరింపులకు గురి చేస్తున్నారన్నారు. కేంద్రం చూసేందుకు వచ్చినప్పుడల్లా కార్యకర్తల ఫోన్లను తీసుకొని, అనవసరంగా ప్రశ్నలు వేస్తారన్నారు. ఇది అధికార దుర్వినియోగం తప్ప మరేమీ కాదని తీవ్రంగా విమర్శించారు. కొన్ని సార్లు సెంటర్లకు కాలం చెల్లిన కందిపప్పు, గుణం లేని సరుకులు వచ్చాయని, వాటిని లబ్ధిదారులకు నచ్చజెప్పి ఇవ్వాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. సెంటర్ల అవసరాలకు సరైన సరుకులు రావడం లేదని, పాలు, నూనెలు కూడా సమయానికి అందడం లేదు అని వెల్లడించారు. పదో తరగతి పాస్ అయిన వారు కూడా ఈ ఉద్యోగం చేస్తున్నారు కానీ ఇప్పుడు వచ్చే అన్ని యాప్‌లు, అప్‌డేట్‌లు, ఎఫ్‌ఆర్‌ఎస్‌లు ఫోన్‌లో చేయాల్సి వస్తోందన్నారు. ఈ పనులను సులభం చేయడం బదులు, సిడిపిఒ ఆదేశాలు, ఒత్తిడులు పెంచుతున్నారని విమర్శించారు. గతంలో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ లేదని వర్కర్లు గుర్తు చేసుకున్నారు. ముందు పనిచేసిన సిడిపిఓలు, సూపర్‌వైజర్లు ఎప్పుడూ మాట్లాడేటప్పుడు గౌరవం చూపేవారని, సమస్యలు వచ్చినప్పుడు అర్థం చేసుకునేవారు కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారిపోయిందన్నారు. కార్యకర్తలకు మానసిక ఒత్తిడి పెరిగిపోతోందని తెలిపారు. యూనియన్ నాయకత్వం ప్రభుత్వాన్ని కోరుతూ కోవూరు అంగన్‌వాడీ ప్రాజెక్టులో శాంతి వాతావరణం తిరిగి రావాలంటే, సిడిపిఒ శారదను వెంటనే బదిలీ చేయాలన్నారు. ప్రాజెక్టులోని సమస్యలపై జిల్లా అధికారులు సంపూర్ణ విచారణ జరిపాలన్నారు. అవసరమైతే పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

రోడ్డు భద్రతపై అవగాహన



ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని రాగూర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వేమారెడ్డి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు మోటివేషన్ గుడ్ టచ్ – బ్యాడ్ టచ్, రోడ్డు భద్రత నియమాలపై విద్యార్థులకు ఎగ్జాంపుల్స్ ద్వారా వివరించి, విద్యార్థులను మోటివేట్ చేశారు. అదేవిధంగా ఎస్ఐ సైదులు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడిని అధిగమించాలని విద్యార్థులు చిన్న విషయాలకే సూసైడ్ లాంటివి చేసుకునే ప్రయత్నాలు పూనుకోకూడదని, విద్యార్థులు వాళ్ళ ఉజ్వల భవిష్యత్తును చక్కగా నిర్మించుకోవాలని, సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని, బాధ్యతగా గుర్తెరిగి, పెంచి పోషిస్తున్న తల్లిదండ్రులకు, పాఠశాల గురువులకు కీర్తిప్రతిష్టలు తెచ్చేవిధంగా నడుచుకోవాలని తెలియజేశారు. అనంతరం పదవ తరగతిలో ఎస్ఎ-1లో ప్రతిభ కనబరచిన విద్యార్థులను సన్మానించారు.

'రైతన్న మీకోసం'పై అవగాహన



ప్రజాశక్తి-ఉదయగిరి : మండల పరిధిలోని కృష్ణంపల్లి గ్రామంలో రైతన్న మీకోసం కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామాల్లో రైతులకు ప్రస్తుతం పంటల్లో విత్తనశుద్ధి, సమగ్రసస్య రక్షణ చర్యలు, ఫార్మ్ మెకానిజేషన్ డ్రిప్, స్ప్రింక్లర్ల పాతకాల పద్ధతులను గురించి వివరించారు. మెట్ట ప్రాంతంలో కాలానికి అనుగుణంగా పెట్టుబడులు తగ్గించి వేసుకునే పంటలను సూచించడం జరుగుతుందని ప్రతి రైతు అవగాహన కలిగి అధిక వడ్డీలతో పంటనష్టం జరగకుండా అధికంగా యూరియాను వాడకుండా ప్రకృతి వ్యవసాయం సాగు చేస్తూ రసాయనిక ఎరువుల వాడకం తగ్గించుకుంటూ అధిక దిగుబడులను సాధించుకోవచ్చని అవగాహన కల్పించి కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామ రైతులు, స్థానికులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎఎస్‌పేటలో పందుల బెడద..

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఖాజానాయబ్ రసూల్, దొరసానమ్మ వెలసి ఉన్న ఎఎస్‌పేటలో పందుల బెడద ఎక్కువగా ఉందని సిపిఎం మండల కార్యదర్శి మొగిల్ నిస్సార్ అహ్మద్ పత్రికా ముఖంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత మూడు వారాల క్రితం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో పందుల బెడద ఎక్కువగా ఉందని, అర్జీని సైతం సమర్పించామని కానీ ఇంతవరకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా, దర్గాకు వచ్చే భక్తులకు తీవ్ర ఆటంకాన్ని కలిగిస్తున్న ఈ పందులను వేరే ప్రాంతానికి తొలగించడం, సంబంధిత పందుల యజమానులకు ఎలాంటి నోటీసులు జారీ చేయకపోవడం వల్ల, వీటి బెడద ఎక్కువగా ఉందని, దర్గాకు వచ్చే భక్తులు తీవ్ర అసౌకర్యానికి లోనవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఈ విషయాన్ని నాయకులు, అధికారులు గమనించి, తగు చర్యలు తీసుకోవాలని వాపోయారు.

కిట్ బాక్సులు పంపిణీ



ప్రజాశక్తి-ఉదయగిరి : ఎపికైన 9 పాఠశాలలకు జాదూగర్ పితాలీ కిట్ బాక్సులను గురువారం ఎంఇఒ తోట శ్రీనివాసులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక విద్య వనరుల కేంద్రంలో ఎంపికైన ప్రధాన ఉపాధ్యాయులకు కిట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పితాలీ కిట్ బాక్సులు మండలం మొత్తం మీద 9 పాఠశాలలకు జాదూగర్ ఇట్ బాక్సులు వచ్చి ఉన్నవని ఈ బాక్సులను ప్రధానోపాధ్యాయులకు పంపిణీ చేసినట్లు ఈ కిట్లను ప్రధానోపాధ్యాయులు పాఠశాల స్టాక్ రిజిస్టర్లో నమోదు చేసుకుని విద్యార్థులకు ఉపయోగపడేలా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో దరిశనాల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె.షబ్బీర్, దుర్గంపల్లి పాఠశాల హెచ్ఎం రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి-కావలి : బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఉదయం కావలి పట్టణంలోని ఏరియా హాస్పిటల్‌లో రక్తదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమంలో బడుగు బలహీన వర్గాలు పాల్గొని విజయవంతం చేయాలని బీసీ ఐక్యత భవన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిన్ని వడ ప్రసాదరావు, బీసీ ఐక్యత భవన్ ప్రధాన గౌరవ అధ్యక్షులు ఉరిటి గోవిందు ప్రధాన కార్యదర్శి నాయుడు పరిశుద్ధరావు ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీసీ ఐక్యత భవన్ ప్రధాన కార్యదర్శి నాయుడు పరిశుద్ధరావు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా కావలి ఏరియా హాస్పిటల్ నందు మెగా రక్తదాన శిబిరం జరుగుతుందని బడుగు బలహీన వర్గాలు విద్యార్థులు ప్రజలు అధిక సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రత్యేక సేవా శిబిరాలు ప్రారంభం



ప్రజాశక్తి-ఉదయగిరి : జాతీయ సేవా కార్యక్రమంలో భాగంగా మేకపాటి గౌతమ్‌రెడ్డి వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో వెంగళరావు నగర్ గండిపాలెంలో ప్రత్యేక సేవా శిబిరాలను ప్రారంభిస్తున్నట్లు వ్యవసాయ కళాశాల ఇన్‌ఛార్జ్ డీన్ డాక్టర్ టి.గోపీకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కళాశాలలో చదువుతున్న చివరి సంవత్సరం విద్యార్థులతో 28 శుక్రవారం నుండి వచ్చే డిసెంబర్ 4వ తేదీ వరకు రెండు గ్రామాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామన్నారు. గ్రామాలలో రైతులకు అవసరమయ్యే పశువైద్య శిబిరాలు, రక్తదాన శిబిరం పచ్చదనం పరిశుభ్రత మొక్కలు నాటడం కార్యక్రమాలు చేపడతామని ముఖ్యంగా గ్రామంలో మహిళలకు రక్తహీనత ఎయిడ్స్ తదితర అంశాలపై అవగాహనతో పాటు యువతకు మత్తు పానీయాలు వాడకం వాటి నష్టాలను వివరిస్తూ వారికి పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు. చివరి రోజు ప్రత్యేక రైతు సదస్సును నిర్వహించి కషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు, కావలి వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలతో పూర్తి స్థాయిలో పంటలపై అవగాహన ఉంటుందన్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎన్ సునీత డాక్టర్ పి.లావణ్య కుమారి, డాక్టర్ ఎం.కిషన్‌తేజ్ పాల్గొంటారని అవకాశం పంచాయతీ ప్రజలు రైతులు ఉపయోగించుకోవాలన్నారు.

విద్యార్థికి ల్యాప్‌టాప్ బహూకరణ

ప్రజాశక్తి-కొడవలూరు రూరల్ : చదువులో చురుకుగా రానిస్తున్నా మండలంలోని యల్లాయపాళెం జడ్‌పి ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివిన ఋషినాద్ సింగ్ అనే విద్యార్థికి ఆ పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి ప్రభాకర్ రెడ్డి గురువారం ల్యాప్‌టాప్ అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయిలోకి వెళ్లి పేరు ప్రఖ్యాతలు పొందాలని ఆకాంక్షించారు.

నేడు సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి-కావలి : కావలి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మండల పరిషత్ అధ్యక్షురాలి అనుమతితో శుక్రవారం ఉదయం 11 గంటలకు జరుగుతుందని కావలి ఎంపిడిఒ సిహెచ్ శ్రీదేవి ప్రకటనలో తెలిపారు. కావున అందరూ మండల పరిషత్ ప్రాదేశిక సభ్యులుగ్రామ సర్పంచులు కోఆప్షన్ సభ్యులు జిల్లా పరిషత్ ప్రాదేశిక సభ్యులు అందరూ మండల స్థాయి అధికారులు గ్రామ సర్పంచులు అందరూ వీలు చేసుకుని ఈ సర్వసభ్య సమావేశానికి తప్పక హాజరు కావలసినదిగా ఆమె కోరారు.

రెండు లారీలు ఢీ..

ప్రజాశక్తి-మర్రిపాడు : నెల్లూరు – ముంబై జాతీయ రహదారిపై కండ్రిక నందవరం మార్గం మధ్యలో ముందు వెళ్తున్న లారీని వెనుక వైపు నుండి మరో లారీ ఢీకొట్టిన ఘటన చోటుచేసుకుంది. లారీ ముందు భాగం పూర్తిగా దెబ్బతింది. లారీలలో ఉన్న డ్రైవర్లు సురక్షితంగా బయటపడ్డారు. మంచు ప్రభావం ఎక్కువగా ఉండడంతో ఈ సంఘటన జరిగింది. ప్రమాదం జరిగిన స్థలాన్ని ఆత్మకూరు మోటార్ వాహనాల ఇన్స్పెక్టర్ రాములు పరిశీలించారు. జాతీయ రహదారిపై ప్రయాణించే వాహనదారులు అతి వేగంగా వెళ్లి ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

ఆలయాల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-సంగం : మండలంలోని పలు ప్రముఖ ఆలయాల అభివృద్ధి పనులకు స్థానిక టిడిపి నాయకులు శంకుస్థాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చొరవతో మంజూరైన ఈ నిధులు మండలంలోని అనేక దేవాలయాల పునరుద్ధరణ, అభివృద్ధికి ఎంతగానో దోహదపడనున్నాయి. శంకుస్థాపన సందర్భంగా టిడిపి నాయకులు, కార్యకర్తలు ఆలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి సంప్రదాయబద్ధంగా పూజా కార్యక్రమాలు పూర్తిచేసిన అనంతరం, ఆలయాల అభివృద్ధి పనులకు వేద మంత్రోచ్ఛారణల మధ్య భూమి పూజ చేసి, శంకుస్థాపన చేశారు. కార్యక్రమాలలో టిడిపి మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి, నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డికి టిడిపి నాయకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ బాబు, విజయ కృష్ణారెడ్డి, బండా హరికిషోర్ రెడ్డి, హజరత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఉదయగిరి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్

రోడ్లు ప్రారంభం

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు మండలంలోని కొండాయపాలెం నుండి తొడుగుపల్లి మీదుగా పామూరుపల్లికి రూ.1.80లక్షలతో నిర్మించిన తారు రోడ్డును, కొండాయపాలెం మెయిన్ రోడ్డు నుండి ఎస్‌సి కాలనీ వరకు రూ.33 లక్షలతో నిర్మించిన సిమెంట్ రోడ్డును గురువారం ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ ప్రవీణ దంపతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారుగా రూ.50కోట్లతో సిమెంట్ రోడ్ల నిర్మాణం వింజమూరు వయా చాకలికొండ నుండి తిమ్మారెడ్డిపల్లి వరకు రూ.2.5 కోట్లతో తారు రోడ్డు నిర్మాణం రూ.10కోట్లతో నియోజకవర్గంలో అవసరమైన చోట నూతన బీటీ రోడ్లు, మరమ్మతుల పనులు రూ.30 కోట్లతో కలిగిరి వయా కొండాపురం మీదగా వలేటివారిపాలెం వరకు డబుల్ రోడ్డు నిర్మాణ పనులను చేపట్టిన ఘనత ఓటమి ప్రభుత్వానికి దక్కుతుందని రైతన్న మీకోసం కార్యక్రమం ద్వారా రైతులను అన్నివిధాలుగా ఆదుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ చంద్ర మధుసూదన్ రావు, జెడ్‌పిటిసి రావెళ్ళనాగేంద్ర, క్లస్టర్ ఇన్‌ఛార్జి పోకా మహేష్, యూనిట్ ఇన్‌ఛార్జ్ నాదెళ్ల రాజా, మండల ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ యాదవ్, సొసైటీ చైర్మన్ గుర్రం గోపి, డైరెక్టర్ మానం కొండలరావు, జనసేన మండల కన్వీనర్ నాయబ్ రసూల్, టిడిపి నాయకులు చంద్ర వెంకయ్య, గొడుగులూరి మాలకొండ్రా యుడు, మూలె వీరారెడ్డి, పేరం సుధాకర్‌రెడ్డి, ఆవుల అరుణ, ముజ్జే లక్ష్మీనారాయణ, కృష్ణంరాజుపల్లి సర్పంచ్ పందిటి వెంకటనారాయణ రాజు, మూలెం హజరత్ రెడ్డి, తెల్లగొర్ల వెంకటయ్య, కొనికిపోగు వెంగయ్య, కొత్తులూరి మహాదేవ, దనెంకుల నాగేంద్ర, మాదినేని వెంగళరావు, నక్కల నాగార్జున, నక్కల నాగేశ్వరరావు, తదితరులున్నారు.

ఆవాజ్ పట్టణ కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కోవూరు

కోవూరు నూతన ఆవాజ్ పట్టణ కమిటీ మహాసభ స్థానిక మందబయలు వద్ద ఉన్న సీతాపోలయ్య భవనంలో గురువారం జరిగింది. ఈ మహాసభకు ఎస్‌కె పాతిమా అధ్యక్షత వహించారు. ఈసందర్భంగా ఆవాజ్ మండల కార్యదర్శి ఎస్‌కె చాన్‌బాషా, ఆవాజ్ సీనియర్ నాయకులు ఎస్‌కెబాబు మాట్లాడారు. పెద్ద పడుగుపాడులో షాదీమంజిల్ శిథిలావస్థలో ఉందన్నారు. ఈ భవనాన్ని నూతనంగా నిర్మించాలి. గుమ్మళ్ల దిబ్బలోని ముస్లిములకు శ్మశాన స్థలాన్ని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. 50ఏళు పైబడిన ముస్లిములకు ఫించన్ ఇవ్వాలని కోరారు. అనంతరం పట్టణ నూతన కమిటీని ఎన్నుకున్నారు.

నూతన కమిటీ ఎన్నిక: పట్టణ కార్యదర్శిగా ఎస్‌కె బాబు మేస్త్రి, అధ్యక్షుడిగా ఎస్‌కె షఫీ, సహాయ కార్యదర్శి రియాజ్ అహ్మద్, కోశాధికారిగా చాన్‌బాషా, సభ్యులు ముత్తుజా, మునీర్, షమీర్, సందానిబాషా, తొమ్మిదిమందితో కమిటీని ఎన్నుకున్నారు.



ఎన్నికైన ఆవాజ్ పట్టణ నూతన కమిటీ

టిడిపి నేత వేధింపులు

- రక్షణ కల్పించాలని బాధిత మహిళ వేడుకోలు..

ప్రజాశక్తి-కావలి



మాట్లాడుతున్న బాధితురాలు

టిడిపి రాష్ట్ర కార్యదర్శి పమిడి రవికుమార్ చౌదరి తనను మానసికంగా, శారీరకంగా లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని, ఆయన నుండి తనకు, తన కుటుంబానికి ప్రాణహాని ఉందని, తనకు రక్షణ కల్పించాలని కావలికి చెందిన గీతాంజలి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో తల్లి కామాక్షి, బిడ్డతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం గీతాంజలి మాట్లాడుతూ తనకు 2016వ సంవత్సరంలో దగదర్తి మండలం, మనుబోలుపాడుకు చెందిన చేజర్ల మహేష్ రెడ్డితో వివాహం జరిగిందని, వివాహం జరిగిన కొద్దిరోజుల నుండి తన భర్త తనను వేధిస్తున్నాడని వాపోయింది. అలానే తన భర్తకి తనకు మధ్య పమిడి రవికుమార్ చౌదరి గొడవలు పెట్టి సర్దుబాటు చేయకుండా తమ ఇంట్లో ఎవరూ లేని సమయంలో తనను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నాడని తెలిపారు. హైదరాబాదులో ఉన్నప్పుడు కూడా తన భర్తతో కలిసి కాపురం చేస్తుండగా తన భర్త లేని సమయంలో రవికుమార్ చౌదరి ఇంటికి వచ్చి, తనను అనేకరకాలుగా మాట్లాడుతూ మానసిక వేదనకు గురిచేశాడని తెలిపారు. మనుబోలుపాడు గ్రామంలోని ఆయన గెస్ట్ హౌస్‌లో తనను తన భర్త ముందు కొంతమందితో తనపై దాడి చేయించారని బతిమిలాడినా కూడా ఆయన వినకుండా దాడికి ఉసి గొలిపిదాడి చేయించారన్నారు. అప్పుడు తాను తన భర్త మహేశ్వరరెడ్డి, పమిడి రవికుమార్ చౌదరి మరికొందరిపై కావలి టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసి ఉన్నానని ఆ కేసు కూడా కోర్టులో జరుగుతుందని తెలిపారు. ఆ కేసు నిమిత్తం వాయిదాకు హాజరయ్యేందుకు కావలి కోర్టుకు విచ్చేసి బయటకు వస్తుండగా తన భర్త మరికొందరు తనపై తన అమ్మ కామాక్షిపై దాడి చేశారని ఈ విషయంపై కూడా పోలీసులకు ఫిర్యాదు చేశామని తెలిపారు. ఈ దాడి చేయడానికి కారణం కూడా పమిడి రవికుమార్ చౌదరినే అని రాజకీయ అండదండలతోనే ఆయన అలా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. తన భర్తను కూడా ఆయన దగ్గరే పెట్టుకుని తనకు విభేదాలు సృష్టించి కాపురం చేయకుండా చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని తెలిపారు. పమిడి రవికుమార్ చౌదరికి సంబంధించిన వ్యక్తులు తమను చంపేందుకు తన ఇంటిచుట్టూ రెక్కీ నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు తన కుటుంబానికి పమిడి రవికుమార్ చౌదరి, తన భర్త వైపు నుండి ప్రాణహాని ఉందని వారి నుండి రక్షించాలని పోలీసులను కోరారు.

నిందితులను శిక్షించాలి..

- ఉదయగిరి ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్

ప్రజాశక్తి-జలదంకి



ఎంఎల్‌ఎకు తమగోడు చెప్పుకుంటున్న వైనం

మా పార్టీ మండల నాయకుడు గొట్టిపాటి ప్రసాద్ నాయుడును దారుణంగా హత్యగావించిన హంతకులను పట్టుకుని చట్టం ముందు నిలబెడతామని ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ అన్నారు. బాధితుని కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కావలి ఏరియా వైద్యశాలలో పోస్టుమార్టం జరుగుతున్న ప్రసాద్ నాయుడు మృతదేహాన్ని గురువారం సందర్శించారు. వైద్యులతో పోలీసులతో మాట్లాడారు. మృతుని కుటుంబ సభ్యులను సోదరుడు వెంకటేశ్వర్లు నాయుడును పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ దారుణ ఘటన తనను తీవ్రంగా కలిచివేసిందని, పార్టీ ఒక మంచి నేతను కోల్పోయిందని విచారం వ్యక్తం చేశారు. న్యాయం కోసం తాను అండగా ఉంటానని వారికి భరోసా నిస్తు సంతాపం వ్యక్తం చేశారు. మండలంలోని చింతలపాలెంలో పోలీసు అధికారులతో కలిసి హత్య జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కేసును వేగవంతంగా చేదించాలని పోలీసులను ఆదేశించారు. ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులకు సూచించారు.

టిడ్కో భవనాల్లో కార్డన్ సెర్చ్

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని టిడ్కో భవనాల్లో ఆత్మకూరు డిఎస్‌పి కె.వేణుగోపాల్ ఆధ్వర్యంలో సిఐ గంగాధర్, ఎస్ఐలు, సిబ్బందితో గురువారంకార్డెన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ వారి ఆధార్ కార్డులను పరిశీలించి అనుమతులు లేని 19 ద్విచక్ర వాహనాలు, మూడు ఆటోలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి అజిత వేజెండ్ల ఆదేశాలతో ఆత్మకూరు సిఐ గంగాధర్‌తోపాటు డివిజన్ పరిధిలోని 8మంది ఎస్ఐలు 50 మంది కానిస్టేబుల్స్‌తో ఈ తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు మత్తు పదార్థాల రవాణా అరికట్టడం మహిళలపై జాగ్రత్తలు, పలు నేరాలు ఇతర వ్యవహారాలలో ప్రజలను అప్రమత్తం చేస్తూ ఎటువంటి నేర కార్యక్రమాలు నిర్వహించకుండా జరగకుండా ముందస్తుగా సూచనలు చేయడం కోసమే ఈ తనిఖీ నిర్వహించినట్లు తెలిపారు. ఇటువంటి భవన సముదాయాలలో పరిచయం లేని వ్యక్తులు నేర ప్రవర్తన కలిగిన వారు వచ్చే అవకాశం ఉన్నందున ప్రతిఒక్కరూ వాటిని పరిశీలిస్తూ ఎటువంటి అనుమానం ఉంటే వెంటనే సంబంధిత వ్యక్తుల వివరాలు పోలీసులకు తెలపాల్సిందిగా సూచించారు. కార్యక్రమంలో పోలీసులు ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి ఇంట్లో ఉంటున్న వారి ఆధార్ కార్డులను పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. ఇక్కడ నివసిస్తున్న వారికి పలు జాగ్రత్తలు సూచించారు.



టిడ్కో ఇళ్ల వద్ద మాట్లాడుతున్న పోలీసులు

విఒఎలకు శిక్షణ

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎంపిడిఒ రఫీఖాన్ తెలిపారు. గురువారం ఆత్మకూరు ఎంపిడిఒ కార్యాలయంలో స్థానిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో 5వ లక్ష్యమైన పరిశుభ్రమైన పచ్చని గ్రామం గురించి మండలంలోని సంఘబంధం అధ్యక్షులు ఉపాధ్యక్షులు, ప్రతి గ్రామ పంచాయతీ నుంచి ఇద్దరు పొదుపు మహిళలకు వి.ఒ.ఎ.లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ రఫీఖాన్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పరిశుభ్రత, పచ్చదనం సాధించే దిశగా వ్యక్తిగత పరిశుభ్రత, గృహాలు, గృహాల చుట్టు పరిశుభ్రత, వీధులలో పరిశుభ్రత అలాగే గ్రామంలోని ప్రతి ఇంటి నుంచి తడి చెత్త పొడి చెత్త వేరుచేసి ప్రతి మహిళ పంచాయతీ ఇచ్చేలాగున సదరు చెత్తను చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలకు తరలించడం తద్వారా వర్మీ కంపోస్టును తయారు చేయడం వంటి అంశాల గురించి శిక్షణ ఇచ్చారు. ఈ విధంగా శిక్షణ పొందిన పొదుపు మహిళలు గ్రామంలోని ప్రతి ఇంటికి తిరిగి ఈ విషయాలపై ప్రతి కుటుంబంలోని మహిళలకి అవగాహన కల్పించవలసినదిగా ఎంపిడిఒ తెలియజేశారు. కార్యక్రమంలో వెలుగు ఎపిఎం.హరి, కరటంపాడు పంచాయతీ కార్యదర్శి షేక్ షఫీ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపిడిఒ రఫీఖాన్

మాదకద్రవ్యాలతో జీవితం నాశనం

ప్రజాశక్తి-కావలి

మాదక ద్రవ్యాలతో జీవితం నాశనం చేసుకోవద్దని ప్రముఖ చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ శ్రీరాం మనోహర్ బాబు కోరారు. జూనియర్ రెడ్‌క్రాస్ అడ్వైజర్ బెజవాడ ప్రసన్నకుమార్ ఆధ్వర్యంలో ముసునూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జగన్నాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ శ్రీరామ్ మనోహర్ బాబు మాట్లాడుతూ, డ్రగ్స్ వినియోగం సరదాగా ప్రారంభమై జీవితాన్ని నాశనం చేస్తుందన్నారు. డ్రగ్స్ వినియోగించేవారు మానసికంగా, శారీరకంగా ఆరోగ్యాన్ని కోల్పోతారన్నారు. డ్రగ్స్ వినియోగం వల్ల శరీరంలోని పలు అవయవాలు దెబ్బతిని, మరణానికి దగ్గరవుతారన్నారు. విద్యార్థులు చదువుపై దృష్టి సారించాలని, తనలోని నైపుణ్యాలను గుర్తించి, వాటినిఅభివద్ధి చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన "డ్రగ్స్ వద్దు బ్రో – స్కిల్స్ ముద్దు బ్రో" అని నినాదాలు చేయించారు. కావలి రూరల్ సబ్ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ మాట్లాడుతూ సరదాగా సిగరెట్‌తో ప్రారంభమై, చివరకు మాదక ద్రవ్యాలకు బానిస కావడంతో జీవితం ముగిసి పోతుందన్నారు. ఎవరైనా మాదక ద్రవ్యాలు అలవాటు చేయాలని ప్రయత్నిస్తే ఉపాధ్యాయులకు, పోలీస్ వారికి తెలపాలని అన్నారు. పోలీస్ శాఖ ఈగిల్ (ఎలైట్ యాంటీ నార్కోటిక్స్ గ్రూప్ ఫర్ లా ఎన్‌ఫోర్స్‌మెంట్) విభాగం ద్వారా రెడ్‌క్రాస్, ఎన్‌సిసి, ఎన్.ఎస్.ఎస్. సహాయంతో అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. న్యాయవాది బెజవాడ అభిసాగర్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగ నివారణకు ఎన్‌డిపిఎస్ చట్టం అంటే "నార్కోటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సెస్ యాక్ట్, 1985" ఏర్పాటు చేశారని, ఈ చట్టం భారతదేశంలో మాదకద్రవ్యాల ఉత్పత్తి, తయారీ, సాగు, స్వాధీనం, అమ్మకం, కొనుగోలు, రవాణా, నిల్వ, వినియోగాన్ని నిషేధిస్తుంన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, జెఆర్‌సి కోఆర్డినేటర్ ఎస్.రమణయ్య, ఉపాధ్యాయులు ప్రసాద్, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ జి.హరనాథ్ పాల్గొన్నారు.



డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పిస్తున్న దృశ్యం



రూ.2 లక్షలు విరాళం

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు పట్టణంలోని బైపాస్ రోడ్డులో వెలసియున్న శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి నూతన కళ్యాణ మండపానికి కంచి పరమేశ్వరరెడ్డి రూ.2 లక్షలు విరాళం ప్రకటించారు. గురువారం నూతన కళ్యాణ పండపం భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు ఆయనను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అదేవిధంగా పలువురు కళ్యాణ మండప నిర్మాణానికి తమవంతు విరాళాలు ప్రకటించడంతో ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

భోజన ప్యాకెట్లు వితరణ

ప్రజాశక్తి-కావలి



కావలి పట్టణం కేర్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ మోనతేజ – బి.కిషోర్ దంపతుల కుమారుడు చిరంజీవి బి. దానిష్ హుస్సేన్ 5వ పుట్టినరోజు సందర్భంగా కావలి పట్టణం పరిసర ప్రాంతమైన బుడంగుంట గిరిజన కాలనీలోని పేదలకు బుధవారం సంయుక్త సేవా సంస్థ ఆధ్వర్యంలో భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు కేర్ డెంటల్ హాస్పిటల్ డాక్టర్ మోనతేజ – బి.కిశోర్ దంపతులు వారి స్నేహితుడు మోర్ల.రాజేంద్రప్రసాద్, సంయుక్త సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సురేంద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలు డాక్టర్ మోనతేజ – బి కిషోర్‌లు మాట్లాడుతూ సంయుక్త సేవాసంస్థ ద్వారా చేస్తున్న సేవలను గుర్తించిన తాము సంస్థను ఆదర్శంగా తీసుకొని నేడు తన కుమారుడు చిరంజీవి దానిష్ హుస్సేన్ పుట్టినరోజును పురస్కరించుకుని పేదలకు భోజనం ప్యాకెట్లు వితరణ చేసినట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా సంయుక్త సేవాసంస్థ ద్వారా పేదలకు సేవలు ఆందిస్తామని తెలిపారు.

12750 క్యూసెక్కుల నీరు విడుదల

ప్రజాశక్తి-అనంతసాగరం

సోమశిల రిజర్వాయర్ నుంచి గురువారం 12750 క్యూసెక్కుల నీటిని విడుదల చేసినట్లు అధికారులు తెలియజేశారు. సోమశిల రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 77.988 టిఎంసిలు. గురువారం సాయంత్రం 6గంటలు వరకు నీటినిల్వ 72.737 టిఎంసిలు. ప్రస్తుత స్థాయి 99.862 మీటర్లు. దక్షిణ కాలువకు 200 క్యూసెక్కులు, ఉత్తరకాలువకు 400 క్యూసెక్కులు, ఎస్‌కెఎఫ్‌ఎఫ్‌సికి 2వేల క్యూసెక్కులు, పెన్నాకు 10150 క్యూసెక్కులు మొత్తంగా 12750 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు.

రవికాంత్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి



కావలి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ చీదెల రవికాంత్ జన్మదినంను పురస్కరించుకొని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తటవర్తి రమేష్ ఆధ్వర్యంలో రవికాంత్ హాస్పిటల్‌లో డాక్టర్‌ను సన్మానం చేశారు. కార్యక్రమంలో అమరా వేదగిరి సుబ్బరాయుడు గుప్త, పాదర్తి నాగరాజు, గాదంశెట్టి మధుసూదన్ రావు, కంచర్ల కళ్యాణ్ చక్రవర్తి, మొగలపల్లి రాజా, వేమా రమేష్ బాబు, గంగిశెట్టి నందకిషోర్, అనుమాల శెట్టి శివయ్య, వేమూరు శ్రీనివాసులు, ఒరుగంటి రామకృష్ణ, అజయ్, ఒరుగంటి సురేష్ బాబు, ఒరుగంటి రవి, సత్య షాపింగ్ సత్యం, మొగలపల్లి రాజా, గుర్రం సురేష్ కుమార్, వేముల సునీల్, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రాథమిక దశలోనే కుష్టు నివారణ

ప్రజాశక్తి-కావలి

రాష్ట్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా 17వ తేదీ నుండి 30వ తేదీ వరకు జరుగుతున్న కుష్టు వ్యాధి సర్వే తనిఖీ నిమిత్తం జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుజాత, జిల్లా అడిషనల్ వైద్యాధికారి డాక్టర్ ఖాదర్ వలీ, కావలిలోని పుల్లారెడ్డి నగర్, రాజీవ్ నగర్ ఏరియాలలో జరుగుతున్న కుష్టు వ్యాధి సర్వే తీరును పరిశీలించి, తదుపరి డిప్యూటీ డిఎంహెచ్‌ఒ కావలి ఆఫీస్ ప్రాంగణంలో కావలి డివిజన్ ఎ.ఎన్.ఎం.ఎస్, ఎం.ఎల్.హెచ్.పి.కీ ఆర్‌సిహెచ్ 2.0పై జరుగుతున్న ట్రైనింగ్‌కు ముఖ్య అతిథిగా విచ్చేసి జరుగుతున్న సర్వే గురించి, ఇతర ప్రోగ్రామ్స్ గురించి తగు సూచనలు సలహాలిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్‌ఒ డాక్టర్ బ్రిజిత, అర్బన్ మెడికల్ ఆఫీసర్లు, డిపిఎంఒ నరసారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరు–ముంబై జాతీయ రహదారిపై ఓ స్కూటర్‌ను కారు ఢీకొన్న ఘటనలో తీవ్రగాయాలతో చిలంకూరి రామలింగారెడ్డి అనే వ్యక్తి నెల్లూరులో చికిత్స పొందుతున్నారు. పోలీసులు తెలిపిన వివరాల్లోకెళితే.. ఎఎస్‌పేట మండలం తెల్లపాడు గ్రామానికి చెందిన చిలంకూరి రామలింగారెడ్డి అనే వ్యక్తి నెల్లూరుపాలెం వద్ద పెట్రోల్ బంకులోకి వెళ్తూ ఉండగా ఉదయగిరి నుండి నెల్లూరుకు వెళ్తున్న ఓ కారు ఢీకొంది. ఈ ఘటనలో తీవ్రగాయాలతో రామలింగారెడ్డి అపస్మారక స్థితికి చేరుకున్నాడు. దాంతో వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు. ఆత్మకూరు సిఐ గంగాధర్ ఈ ప్రమాద ఘటనపై విచారణ చేపట్టారు. వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు.

Before the Hon'ble Principal Motor Accident Claims Triubunal : Nellore.
M.VO.P.No.346/2025
Vutchuru Aparna - Claimant
Vs
1. Vempati Sampath Kumar
2. Tata Aig General Insurance Company, Ltd., Re.by its **Branch Manager, Nellore.** - Respondents

Notice to 1st Respondent

Vempati Sampath Kumar,
S/o **Venkateswarlu,** Owner cum Dirver of Car bearing Reg.No. TS-07JQ-0759, R/o. Sri Sai Nilayam, Raghavendra Colony, Kondapur, Serilingampalli, Ranga Reddy District, Hyderabad Telangana State-500084.

పై నెంబరున క్లయిమెంటు మీ మీద యాక్సిడెంటు నష్టపరిహారము కోరుతూ పై తెలిపిన కోర్టులో M.V.O.P.No.346/2025 పిటిషన్ దాఖలు చేసియున్నారు. సదరు పిటిషన్‌లో మీకు నోటీసు నిమిత్తం **తేది: 1-12-2025** న వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు **ఉదయం 10.30 గంటలకు** మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

వై.రమేష్, బి.కాం., బి.ఎల్.,
క్లయిమెంట్ తరపు న్యాయవాది, నెల్లూరు.

CHANGE OF NAME
I, BANDI ANANTH KUMAR REDDY (Old Name), Resident of D. No.1-8, Vaviletipadu, Near Mahalaxmi Temple, Nellore Rural, SPSR Nellore District - 524002,A.P, hereby declare that I have changed my name as
BANDI ANANTHA KUMAR REDDY
Henceforth, I will be known as
BANDI ANANTHA KUMAR REDDY

CHANGE OF NAME
Srinivas.K. (Old name) son of Korrapati Nageswara Rao resident of D.No. 11-31-18, Ramamurthy pet, Kavali town, SPSR Nellore Dt. A.P. here by declare That I have changed my name as KORRAPATI SRINIVAS (New name) Henceforth I will be known as
KORRAPATI SRINIVAS

CHANGE OF SURNAME
I, POTURAJU SWAROOPA (Old Name), D/o. POTHURAJU VIJAYA KUMAR, Resident of Door No.15-719, James Garden, Stonehousepet, Nellore District, Andhra Pradesh - 524002. I have changed my surname as POTHURAJU SWAROOPA (New Name) D/o. POTHURAJU VIJAYA KUMAR. Hereafter my surname is known as
POTHURAJU SWAROOPA
(New Name)
D/o. POTHURAJU VIJAYA KUMAR

కర్నూలు ఘటన మృతులకు నివాళులు

ప్రజాశక్తి-వింజమూరు: కర్నూలు అగ్ని ప్రమాద బస్సు దుర్ఘటనలో దురదృష్టకరంగా ప్రాణాలు కోల్పోయిన గోళ్ళ రమేష్, గోళ్ళ అనూష, వారి ఇద్దరు చిన్నారి పిల్లల చిత్రపటాలకు గౌరవ ఎంఎల్‌ఎ కాకర్ల సురేష్ పుష్పాంజలి ఘటించి, వారికి హృదయపూర్వక నివాళులర్పించారు. ఈ బాధాకర సందర్భంలో ఆయన తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ, అమాయక ప్రాణాలను కోల్పోయిన ఈ విషాదం ఎంతో కలచివేసిందన్నారు. కార్యక్రమంలో బంధు మిత్రులు, స్నేహితులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రత్యేక వైద్య శిబిరం

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండలంలోని అను మసముద్రం గ్రామపంచాయతీ పరిధిలోని తెల్లపాడు గ్రామంలో ఆత్మకూరు డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో వారం రోజులపాటు ప్రత్యేక వైద్య శిబిరం స్థానిక ఎఎస్‌పేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్, వారి సిబ్బందితో నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎస్‌పేట పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్ కె.లక్ష్మీనరసింహస్వామి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సిహెచ్ ఉమామహేశ్వరి, ఆత్మకూరు కళాశాల కరస్పాండెంట్ ఏ.నరసింహారెడ్డి, ప్రిన్సిపల్ విజయభాస్కర్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ టి.పెంచలయ్య, అధ్యాపకులు ప్రసా దు, రమేష్ బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

దేవాలయంలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-కోవూరు: మండలంలోని పాటూరు తూర్పుపల్లి పాలెం గ్రామంలోని మహాలక్ష్మి దేవాల యంలో బుధవారం అర్ధరాత్రి సమయంలో భారీ ప్రమాదం చోటు చేసుకుంది. ఆలయంలో ఆకస్మాత్తుగా ఏర్పడిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి వేగంగా వ్యాపిం చాయి.ఈ అగ్నిప్రమా దంలో అమ్మవారి చీరలు, పట్టు వస్త్రాలు, అలంకరణ పు ష్పా లు, ఆభరణాలు, దేవాలయంలోని పూజా సామగ్రి మొత్తం అగ్నికి ఆహుత య్యాయి. విషయం తెలిసిన గ్రామస్తులు వెంటనే చేరుకుని మంటలను ఆర్పే ప్రయత్నం చేసినా, అప్పటికే విలువైన వస్తువులు దగ్ధమయ్యాయి.సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను పూర్తిగా నియంత్రించారు. అదృష్టవశాత్తు ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. సంఘటనపై స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారం భించారు.గ్రామస్తులు ఈ ఘటనపై తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, దేవస్థానం మర మ్మతులు, భద్రతా ఏర్పాట్లను బలోపేతం చేయాలని కోరారు.

విద్యార్థులకు ప్రోత్సాహక పారితోషకాలు

ప్రజాశక్తి-కోవూరు: కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గతంలో సంగీతం టీచర్‌గా పనిచేసిన కమతం అనురాధ ఈ పాఠశాలపై అభిమానంతో బాగా చదువుతున్న విద్యార్థులపై ఉన్న మమకారంతో 11 మంది విద్యార్థులకు ఒక్కొ క్కరికి రూ.10 వేలు చొప్పున రూ.1.10 లక్షలను గురువారం పాఠశా లలో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భ పాఠశాల ప్రధానోపాధ్యాయిని సోఫియా కిరణ్మయి మాట్లాడుతూ సంగీతం టీచర్ అనురాధ వారి భర్త ప్రసాదరావులు విద్యార్థులపై ఉన్న మమకారంతోఅనురాధ తండ్రి కీర్తిశేషులు కమతం వీరాస్వామి జ్ఞాపకార్థ ఇటువంటి మంచి కార్యక్రమానికి పూనుకోవడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఇటువంటి వారిని స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యం..

ప్రజాశక్తి-సైదాపురం: మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఉంది. ఇక్కడికి వైద్యం కోసం వచ్చే రోగులకు వెంటనే వైద్యం అందించాలి కానీ గంటలు సమయం గడుస్తున్న డాక్టర్లు వైద్యం అందించని వైనం ఇక్కడ తారస పడుతుంటాయి.స్థానిక గిరిజనుడు గుండెలో నొప్పి కారణంగా కుటుంబ సభ్యులు, బంధువులు వైద్యం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకొని వచ్చారు.ఆ వ్యక్తిని ఎవరు పట్టించుకోలేదు. డాక్టర్ల కోసం పలుమార్లు తిరిగినా పేషెంట్‌కి వైద్యం అందించకపోవడం తో చేసేదేమీ లేక బెడ్ మీద వైద్యం కోసం ఎదురు చూస్తూ నిరీక్షించారు.ప్రాణాలు పోతే బాధ్యత ఎవరు వహిస్తారని కుటుంబ సభ్యులు తమ ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసరమైతే రోగుల పరిస్థితి అంతే సంగతులు. ఇది ఆసుపత్రి పనితీరు అని విమర్శలు వెలువెత్తుతున్నాయి. స్థానికుడు గిరిజన వ్యక్తికి సమీప వ్యక్తి జగన్మోహన్ మాట్లాడుతూ గుండెల్లో నొప్పి కారణంగా పేషెంట్‌ను తీసుకొచ్చి గంటల వ్యవధి గడుస్తున్న డాక్టర్లు మాత్రం చికిత్స అందించ కుండా కాలయాపన చేస్తున్నారన్నారు. కనీసం పేషెంట్ కి మాత్రలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో హాస్పిటల్ పనితీరు ఉందని మండిపడ్డారు. జిల్లా ఉన్నత అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా పేరుకే హాస్పిటల్ ఇక్కడ సేవలందించే నాధుడే లేరన్నారు.ఇకనైనా ఈ హాస్పిటల్ పనితీరు మారేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు చొరవ చూపాలని బంధువులు, పలువురు కోరుతున్నారు.


చికిత్స అందక బెడ్‌పై ఉన్న దృశ్యం

ముదిరాజుల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి నెల్లూరు అర్బన్: నెల్లూరు జిల్లా ముదిరాజ్ మహాసభ నూతన అధ్యక్షులుగా ప్రముఖ అభయ్ డెంటల్ కేర్ హాస్పిటల్ వ్యవస్థాపకుడు డాక్టర్ నీరుకట్టు వెంకట అభిలాష్ ముదిరాజ్ ను ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నారాయణ ముదిరాజ్ నియమించడం జరిగింది. గురువారం కిసాన్ నగర్ లోని జిల్లా ముదిరాజ్ మహాసభ భవనంలో ఏర్పాటు చేసిన నూతన కమిటీ ఎన్నికల్లో జిల్లా ముదిరాజ్ మహాసభ నూతన అధ్యక్షులుగా డాక్టర్ అభిలాష్ ముదిరాజును నియమిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ అభిలాష్ ముదిరాజ్ మాట్లాడుతూ నామీద ఎంతో నమ్మకంతో జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులుగా నన్ను నియమించడం ఎంతో సంతోషంగా ఉందని ఇది పదవీగా కాకుండా ఒక బాధ్యతగా భావించి నా ముదిరాజు సోదరుల అభివృద్ధికి కృషి చేస్తానని ముదిరాజ్ సంక్షేమ సంఘం ద్వారా అందవలసిన పథకాలు పూర్తి స్థాయిలో అందేందుకు పెద్దల సహకారంతో కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ముదిరాజ్ గౌరవ అధ్యక్షులు సురేష్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కనకల్ల మోహన్, ముదిరాజ్ సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు నారాయణమ్మ ,మహిళా స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఐ. క్రాంతి, అంకయ్య, హరి, రాష్ట్ర ముదిరాజ్ యూత్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ ముదిరాజ్, ఇండ్ల మల్లికార్జునరావు, బత్తల సుబ్రహ్మణ్యం, గంపల సుబ్రహ్మణ్యం, గుడి శ్రీనివాసులు, లక్ష్మీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మాక్ డ్రిల్ అసెంబ్లీలో విద్యార్థినీ పూజిత ప్రతిభ

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

మాక్ డ్రిల్ అసెంబ్లీలో అత్యద్భుతంగా ప్రదర్శించిన వి ద్యార్థినిని ఆదాని ఫౌండేషన్ గురువారం ఘనంగా సత్క రించింది. వివరాల్లోకి వెళితే,,2025 నవంబర్ 26న భా రత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమరావతిలో ని శాసనసభ ప్రాంగణంలోని మాక్ డ్రిల్ అసెంబ్లీ వద్ద స ర్వేపల్లి నియోజకవర్గానికి సంబంధించి కృష్ణపట్నం ఉ న్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కారిపాక పూజిత ప్రాతినిధ్యం వహించింది. సర్వేపల్లి నియోజకవ ర్గంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల నుంచి ఏకైక వి ద్యార్థి కె. పూజిత. వెనుకబడిన తరగతి (బిసి) సంక్షేమ మంత్రిగా మాక్ అసెంబ్లీలో ఆ విద్యార్థి ప్రసంగిం చారు. మాక్ అసెంబ్లీ సెషన్లో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 175 మంది విద్యార్థులు పాల్గొన్నా రు, ఇక్కడ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, హెచ్ఆర్డీ మరియు ఐటి మంత్రి నా రా లోకేష్ మరియు ఇతరులు విద్యార్థులు ఎంఎల్ఎలు, మంత్రులు మరియు స్పీకర్ పాత్రలను పోషించారు. ప్ర ధానోపాధ్యాయురాలు పి.సరళ మరియు అదానీ ఫౌండే షన్ ఉత్తాన్ ఎడ్యుకేటర్స్ ఆమెను ప్రసంగాన్ని సిద్ధం చే సి, సర్వేపల్లి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించడా నికి వీలుగా వేదిక భయాన్ని తొలగించారు. విద్యార్థుల ను అభినందిస్తూ, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ చీ ఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జగదీష్ పటేల్ రాజ్యాంగం పట్ల గౌరవాన్ని పెంపొందించడానికి విద్యార్థులకు సహాయం చేస్తారు. ఈ కార్యక్రమం విద్యార్థులలో నాయకత్వ ల క్షణాలు మరియు పౌర నైపుణ్యాలను పెంపొందిస్తుంద ని సిఇఒ జగదీష్ పటేల్ పేర్కొన్నారు.

వసతి గృహాలకు వంట పాత్రలు మంజూరు

ప్రజాశక్తి -నెల్లూరు సంక్షేమం

బిసి బాలుర,బాలికల వసతి గృహాలకు వంట పాత్రలు మంజూరు చేశామని జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి పి.వెంకట లక్ష్మమ్మ ఒక ప్రకటన చేశారు. వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ విజయవాడ వారి ఆధ్వర్యంలో జిల్లాకు వంటపాత్రలు పంపిణీ చేశామన్నారు. జిల్లాలోని 59 ప్రభుత్వ బిసి బాలుర, బాలికల వసతి గృహాలకు గాను 2025-26 విద్యా సంవత్సరం సంబంధించి 20 కిలోల సైజు అల్యూమినియం పాత్రలు 73, 53 మిక్సీలు జిల్లాకు మంజూరయ్యాయని తెలిపారు. జిల్లాలోని నెల్లూరు, కావలి, బుచ్చిరెడ్డిపాలెం, ఆత్మకూరు, కందుకూరి పరిధిలో ప్రభుత్వ బీసీ బాలుర, బాలికల వసతి గృహాలకు సంబంధిత అధికారుల ద్వారా సరఫరా చేశామని తెలిపారు

అభివృద్ధి బాటలో ఇస్కపల్లి హైస్కూల్

ప్రజాశక్తి-అల్లూరు: ఇస్కపల్లి హైస్కూల్ అభివృద్ధి మా బాధ్యత, ప్రభుత్వ పాఠశాలలకు రోల్ మోడల్‌గా ఇస్కపల్లి హైస్కూల్‌ను తీర్చిది ద్దుతాం అని రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు పేర్కొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రయాణ దూరంతో ఏ ఒక్కరూ పాఠశాల విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో 422 సైకిళ్లను విద్యార్థులకు ఉచితంగా అందిస్తున్నామన్నారు. ఇస్కపల్లి హైస్కూల్‌లో తమ తల్లిదండ్రుల పేరిట మిత్రులు దివ్వెల హరిశ్రీనివాస్ నిర్మించ తలపెట్టిన ఆధునిక వంట గది, భోజనశాలల నిర్మాణాలకు శంకుస్థాపన చేశామన్నారు. విద్యాశాఖను నారా లోకేష్ ఛాలెంజ్‌గా స్వీకరించారు. పేద, బడుగు, బలహీన, మధ్య తరగతి విద్యార్థుల భవిష్యత్తు కోసం శ్రమిస్తున్నారు. ఇస్కపల్లి హైస్కూల్ విద్యార్థులకు ఉద్యోగాలు వచ్చేవరకు తాను, బీద మస్తాన్ రావు అండగా ఉంటామని, గ్రామస్తులకు ఉపాధి కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. జెఆర్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇస్కపల్లి గ్రామ హైస్కూల్‌లో విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర, హెచ్‌పిఆర్ అధినేత హరి శ్రీనివాస్, పెన్నాడెల్టా వైస్ చైర్మన్ బీద గిరిధర్, డాక్టర్ లోకనాథం, దేవరాల సుబ్రమణ్యం, స్థానిక సర్పంచ్, ఎంపిపి, హైస్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



సర్వసభ్య సమావేశం.

ప్రజాశక్తి నెల్లూరు అర్బన్: నెల్లూరు రాంజీ నగర్ వైఎస్ఆర్‌సిపి సిటీ కార్యాలయంలో గురువారం వైయస్సార్‌సిపి నెల్లూరు సిటీ ఇంచార్జ్ ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి ఆరో డివిజన్ నేతలతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ డివిజన్ నేతలు, కార్యకర్తలను చంద్రశేఖర్ రెడ్డి పేరుపేరునా పరిచయం చేసుకొని వారితో మాట్లాడారు. డివిజన్ పరిస్థితులను అడిగి తెలుసుకుని డివిజన్లో ఎలాంటి సమస్యలు వచ్చినా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కార్యకర్తలు, నేతలకు ఆయన భరోసానిచ్చారు.

గిరిజన కాలనీలో విద్యుత్‌లైన్లు

ప్రజాశక్తి-బిట్రగుంట: బోగోలు మండలం చెంచులక్ష్మి గ్రామం గిరిజన కాలనీలో విద్యుత్ సరఫరా లోఓల్టేజీతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. గురువారం గిరిజన కాలనీకి నూతన లెవెన్ కె.వి.త్రీఫేజ్ విద్యుత్ లైన్ నుండి సింగిల్ ఫేస్ 5 లైన్లను బిగించడం జరిగిందని బోగోలు మండలం విద్యుత్ శాఖ అధికారి జలరాయ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బోగోలు మండల టిడిపి అధ్యక్షులు మాలేపాటి నాగేశ్వరరావు సూచనలతో కావలి శాసనసభ్యుడు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డి సహకారంతో బోగోలు మండలంలో విద్యుత్ పవర్ లైన్లను పెంచడం జరిగిందని, మండలంలోని ప్రజలు సహకరించి విద్యుత్ కరెంటు తీగలపై ఉన్న చెట్టు కొమ్మలను తొలగించి విద్యుత్ సరఫరాకు అంతరాయం లేకుండా చూడాలని కోరారు.


మాట్లాడుతున్న జెవివి నాయకులు

రక్తదానంపై అవగాహన

ప్రజాశక్తి-కోవూరు: జన విజ్ఞాన వేదిక నెల్లూరు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం కోవూరు జే.బి.ఆర్ గవర్నమెంట్ హై స్కూల్లో ఉచిత రక్త గ్రూప్ నిర్ధారణ, రక్తదానం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 400 మంది విద్యార్థులు, ప్రజలకు రక్త గ్రూప్ నిర్ధారణ చేసి రక్త గ్రూప్ కార్డులు అందజేశారు.కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. శ్రీహరి ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు కే. శ్రీనివాసులు, జిల్లా అధ్యక్షులు డా. ఎస్.కే. గౌస్‌బాషా, జిల్లా ప్రధాన కార్యదర్శి డా. పి. బాల కోటేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.చక్రపాణి పాల్గొని రక్తదానంపై అవగాహన కల్పించారు.డా. బాల కోటేశ్వరరావు హాస్పిటల్ నుండి వచ్చిన టెక్నీషియన్ల బృందం 400 మందికి రక్త నమూనాలు పరీక్షించి గ్రూప్ కార్డులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

స్థిరమైన చేపల పెంపకం జరగాలి.

ప్రజాశక్తి-ముత్తుకూరు: ఆక్వా రంగంలో స్థిరమైన చేపలు పెంపకం జరగాలని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త సాదు హరి అన్నారు. జాతీయ మత్స్య అభివృద్ధి మండలి నిధులతో జిల్లా స్థాయిలో చేపల రైతులకు జరుగుతున్న చేపల పెంపకం- నాణ్యమైన విత్తనాల ఉత్పత్తి అంశంపై గురువారం శాస్త్రవేత్త పాల్గొని మత్స్య రైతులకు నైపుణ్యాభివృద్ధి పై శిక్షణ ఇచ్చారు. ఆయనతోపాటు అసిస్టెంట్ ప్రొఫెసర్ పి సందీప్ శిక్షణ ఇవ్వడం జరిగింది.

గుర్తుతెలియని పురుషుడు మతదేహం లభ్యం.

ప్రజాశక్తి-ముత్తుకూరు,మండలంలోని కృష్ణపట్నం గ్రామ సముద్రతీరం వెంబడి గురువారం గుర్తుతెలియని పురుషుడు(45) మతదేహాన్ని కృష్ణపట్నం పోలీస్ స్టేషన్ పోలీసులు గుర్తించారు. స్థానిక ఎస్సై జేపీ శ్రీనివాసరెడ్డి సంఘటన స్థలం చేరుకొని మతదేహాన్ని పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. చేపల వేటకు సముద్రంలోకి వచ్చి ప్రమాదవశాత్తు మరణించి ఉంటారా అనే కోణంలో పోలీస్ శాఖ అనుమానిస్తుంది. ఈ విషయం గురించి తమిళనాడు, పాండిచ్చేరి ప్రాంతాల్లోని మత్స్య సంఘాల నాయకులు , జిల్లా తీర ప్రాంత పోలీస్ స్టేషన్లు , మెరైన్ పోలీసులకు సమాచారం ఇచ్చినామని ఎస్ఐ పేర్కొన్నారు.